MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID :sriswamiplanners@gmail.com
GHMC hmda TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్స్,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 6-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## సమాచార హక్కు చట్టానికి తూట్లు ...

# ఇవిగో సాక్ష్యాలు

- దరఖాస్తుదారుడు కి లిఖితపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన యాచారం స్టేషన్ హౌస్ ఆఫీసర్
- తాము ఐదేళ్లలో ఆసుపత్రులపై కేసులు నమోదు చేయలేదంటూ పేర్కొన్నప్పటికీ, జూన్ 21 2025 లో ఓ ఆసుపత్రి పై కేసు నమోదు చేసిన యాచారం పోలీసులు
- తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారుల ఫిర్యాదు మేరకు ఎంబీబీఎస్ పూర్తి కాకుండానే వైద్యం నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



- ఈ వివరాలన్నీ యాచారం పోలీసులు గోప్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటి?
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ ఈ సంఘటనపై దృష్టి సారించాలి
- ఆర్టిఏ చట్టాన్ని అపహాస్యం చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి...

# మైనింగ్ మాఫియా..'

# కలెక్ట్ అండ్ కవర్' స్కాం..!!



# గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం 6 గంటలకే ఊర్కొండ మండల పరిధిలోని ఉరుకొండపేట, ముచ్చర్లపల్లి గ్రామాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణాల పురోగతి, నాణ్యత, ప్రభుత్వ నిబంధనల అమలు తదితర అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని సూచించారు. పనులను ఆలస్యం చేయకుండా వేగంగా పూర్తి చేయాలని, నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్థానిక అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.



# రైతులు అధిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలి

-భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



# మైనింగ్ మాఫియా..'కలెక్ట్ అండ్ కవర్' స్కాం..!!





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం (క్వారీ--1) లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణ లు తీవ్రంగా వినిపిస్తున్నాయి. "లోడింగ్ చార్జీలు" పేరుతో లారీ యజమానుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తూ, నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతున్నారని లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఏమిటి అసలు దోపిడీ?

**- ప్రతి లోడుకు ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలకు మించి అక్రమంగా వసూళ్లు**
**- రశీదు లేకుండా నగదు వసూలు**
**- క్వారీ పరిధిలో ప్రైవేట్ వ్యక్తుల ఆధిపత్యం**
**- అధికారుల తనిఖీలు కేవలం నామమాత్రం**

ఈ విధంగా జరుగుతున్న అక్రమాలు కేవలం చిన్నస్థాయి కాదు... రోజుకు వేలల్లో, నెలకు లక్షల్లో తిరిగే పెద్ద స్థాయి దందాగా మారిందని స్థానిక వాహనదారులు చెబుతున్నారు.

### తహసీల్దార్ పర్యవేక్షణ ఎక్కడ?

ప్రభుత్వ భూముల్లో జరిగే మైనింగ్ కార్యకలాపాలపై పర్యవేక్షణ బాధ్యత స్థానిక రెవెన్యూ అధికారులపై ఉంటుంది. కానీ
- తహసీల్దార్ కార్యాలయం స్పందన శూన్యం
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేదు
- స్థానికులకు సమాధానం చెప్పే పరిస్థితి లేదు

ఈ నిర్లక్ష్యం వల్లే క్వారీలో అక్రమాలకు అడ్డుకట్ట పడడం లేదని ప్రజలు అంటున్నారు.

### మైనింగ్ శాఖ మౌనం -- కారణం ఏమిటి?

మైనింగ్ మరియూ జియాలజీ శాఖ ప్రధానంగా పర్యవేక్షించాల్సిన విభాగం. కానీ ఇక్కడ పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా ఉంది.
- అక్రమ వసూళ్లపై ఎలాంటి చర్యలు లేవు
- క్వారీ కార్యకలాపాలపై పారదర్శకత లేదు
- అనుమతుల పరిమితులు పాటిస్తున్నారా అన్న దానిపై సందేహాలు

దేశవ్యాప్తంగా అక్రమ మైనింగ్‌పై భారీ జరిమానాలు విధించిన ఘటనలు గతంలో నమోదయ్యాయి. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.


### స్థానికుల అనుమానం ఏమిటంటే

అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద దందా సాధ్యం కాదు రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోవడంలేదు "షేర్ సిస్టమ్" వల్లే అక్రమాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు. ఎల్కేశ్వరం క్వారీ వ్యవహారం కేవలం ఒక గ్రామ సమస్య కాదు... ఇది ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందా లేదా అన్న ప్రశ్నను లేవనెత్తుతోంది. అధికారులు స్పందించకపోతే, ఈ దోపిడీ మరింత విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు

# ఇవిగో సాక్ష్యాలు






సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ యాచారం పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాచారం పోలీసులే ఒక ప్రైవేటు ఆసుపత్రి పై కేసు నమోదు చేసి, తిరిగి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆసుపత్రులపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారుడికి తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం వెనుక ఆంతర్యం లేనిటో అర్థం కావడం లేదని పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని ఓ సామాజిక కార్యకర్త 7-03-2020 నుంది 22-09-2025 మధ్య కాలం లో యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏమైనా ఆసుపత్రులపై కేసు నమోదు చేశారా? అంటూ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని ప్రశ్నించాడు. అయితే దానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్ తాము ఎటువంటి కేసులను నమోదు చేయలేదని ఆర్టిఏ కింద దరఖాస్తు చేసుకున్న సామాజిక కార్యకర్తకు వెల్లడించాడు. కానీ 21-06-2025 నాడు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నకిలీ ఎంబీబీఎస్ సర్టిఫికెట్ తో శ్రీనివాసా పాలీ క్లినిక్ నిర్వహిస్తున్న గుండ్లపల్లి శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయాన్ని ఆర్టిఏ దరఖాస్తుదారుడుకి ఇచ్చిన సమాచారంలో మాత్రం తెలియజేయకుండా, దాచిపెట్టడం అనేక అనుమానాలకు తావునిస్తోం దన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ఇవిగో సాక్ష్యాలు...!

యాచారం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఒక సామాజిక కార్యకర్త ఆర్టిఏ కింద దరఖాస్తు చేసుకోగా, తాము 7-03-2020 నుంది 22-09-2025 మధ్య కాలం లో ఆసుపత్రులపై ఎటువంటి కేసులు నమోదు చేయలేరు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాచారాన్ని గమనించవచ్చు. అలాగే తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారుల ఫిర్యాదు మేరకు 21-06-2025 నాడు ఎంబీబీఎస్ పూర్తి చేయకుండా నే శ్రీనివాస పాలీ క్లినిక్ పేరుతో వైద్య సేవలు అందిస్తూ ప్రజలను మోసగిస్తున్నాడన్న అభియోగంపై బిఎన్ఎస్ చట్టం కింద యాచారం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించవచ్చు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో తాము నమోదు చేసిన కేసు వివరాలను వెల్లడించకుండా ఆర్టిఏ చట్టం లక్ష్యాన్ని దెబ్బతీసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ పై ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ శాఖపరమైన విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు. ఆర్టిఏ కింద అడిగిన వివరాలకు సరైన సమాచారంతో కూడిన వివరాలు అందించాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ కొంతమంది అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్)** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను దశల వారీగా ఆధార్ లింక్ చేసిన బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశాలు చేసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామం పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన పెంచాలని సూచించారు.ముచ్చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్‌కు అక్కడి గ్రామస్తులు పలు సమస్యలను వివరించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల లోపం, మరమ్మత్తుల అవసరం వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిపై వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. గ్రామ సందర్శనలో భాగంగా ఊరుకొండపేట లోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆర్డీవో జనార్దన్ రెడ్డి, పిడి హౌసింగ్ సంగప్ప, తాహసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అబ్దుల్ రషీద్, మ్యాకల మంజుల శ్రీనివాసులు, వినీత ధర్మేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.
పాలకవీడులో బీజేపీ శ్రేణుల సంబరాలు

## రైతులు అధిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలి

**యాదాద్రి జిల్లా, మే 5, క్రైమ్ మిర్రర్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం భువనగిరి నియోజకవర్గ స్థాయి ఉద్యాన రైతుల సమావేశంనకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... పంటల మార్పిడి మరియు ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా ఆయిల్ ఫామ్ యొక్క ప్రాధాన్యతను రైతులకు సవివరంగా వివరించారు. వరి పంట నుండి రైతులు ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు . రైతుల తోటలలో క్షేత్ర స్థాయి పర్యటన చేయించి రైతుల నమ్మకాన్ని కూడగట్టుకుని ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులలో నుండి నాయకులను తయారు చేసి ఆయిల్ పామ్ సాగును ఒక ఉద్యమంల ముందుకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యతను, ఆయిల్ పామ్ సాగు ద్వారా వంట నూనెల దిగుమతులను తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసుకోవచ్చు అని, తద్వారా రైతులకు లాభాలు చేకూరుతాయని వివరించారు. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు 7 % మాత్రమే అయినప్పటికీ దేశ జీడీపీ కి ఉద్యాన పంటల ఉత్పత్తులు 25% సమకూరుస్తున్నాయని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి మాధవి మాట్లాడుతూ.. నియోజకవర్గస్థాయిలో గత సంవత్సరం సాధించిన ఉద్యాన ప్రగతిని మరియు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన వివిధ రకాల ఉద్యాన పథకాలను వాటి యొక్క రాయితీలను రైతులందరికీ తెలియజేశారు. కొంతమంది ఆదర్శ రైతులు వారి యొక్క అనుభవాలను ఉద్యాన పంటల సాగు వివరాలను ఇతర రైతులకు తెలియజేసి ఉద్యాన పంటల వైపు మళ్లించేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారిమురళి, జిల్లా మార్కెటింగ్ అధికారి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, అగ్రికల్చర్ ఏడీఏలు,ఉద్యాన అధికారులు, వ్యవసాయ అధికారులు, ఆయిల్ ఫెడ్ సిబ్బంది, మైక్రో ఇరిగేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీ, కుంభకోణాలతోనే ఆస్తులు పెరుగుతున్నాయి

**సిఐటియు నేత కె.రాజయ్య**



పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 05: చిట్కుల్ గ్రామంలోని లక్ష్మీనగర్‌లో మేడే వారోత్సవాల ముగింపు సభ ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని శ్రామిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా, మహిళలు మరియు పిల్లల కోసం వివిధ ఆటలు, పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ముగింపు సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో కష్టపడే కార్మిక వర్గం ఆస్తులు పెరగడం లేదని, శ్రమ దోపిడీ చేసే వారు మరియు కుంభకోణాలకు పాల్పడే వారి ఆస్తులే పెరుగుతున్నాయని విమర్శించారు. కష్టపడితే ఆస్తులు పెరుగుతాయని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. కూలీలు, కార్మికులు నిజంగా కష్టపడితే వారి ఆస్తులు ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. దేశంలో పెద్ద పారిశ్రామిక వేత్తల ఆస్తులు శ్రమ దోపిడీ వల్లనే పెరిగాయని ఆరోపించారు. కార్మికులు, సామాన్య ప్రజల సమస్యలకు పరిష్కారం సోషలిజంలోనే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్య, వైద్యం వంటి మౌలిక హక్కులు అందరికీ అందుబాటులో రావాలంటే సోషలిజం అవసరమని, ఇల్లు, బట్ట, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు కూడా అదే వ్యవస్థలో సాధ్యమవుతాయని తెలిపారు. దోపిడీ, అవినీతి, ధరల పెరుగుదల వంటి సమస్యలు కూడా సోషలిజంలో ఉండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతకుమార్, ఆంజనేయులు, రాజు, యేసు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి





**-డి.ఎస్.పి వెంకట్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి వాహనదారులకు సూచించారు. మంగళవారం కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి సమకూర్చిన 100 హెల్మెట్లను వాహనదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డివైస్పి వెంకటరెడ్డి సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీవైస్పీ సైరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణ సమయం లో ప్రమాదాల నుంచి బయట పడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాల ని సూచించారు. గ్రామస్తులు పవన్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి





**ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత**

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గతంలో ఎల్లికల్ గ్రామంలో పర్యటించినప్పుడు దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల వ్యయంతో దేవాలయానికి పెయింటింగ్ పనులు చేయించారు. దేవాలయ అభివృద్ధికి సహకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు.. ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను కూడా పరిరక్షించడం అవసరమని రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాలస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ రామేశ్వరయ్య, స్థానిక నాయకులు కళ్ళు భాస్కర్ రెడ్డి, పాలది శివ కృష్ణ, పాలది పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి

**సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు**



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: కార్మికుల ఎదుర్కొంటున్న సమస్య లపై ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళ వారం నేల కొండపల్లి మండ ల కేంద్రంలో సిఐటియు అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్మిక జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వడ్లమూడి మైసయ్య ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మికుల పని గంటల తగ్గింపుకై ఆనాడు చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం వచ్చిందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని దినం స్థానంలో నేడు కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ 12 గంటల పని దినాలను పెంచారని విమర్శించారు. అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికుల ఉపాధికి బతుకు భద్రతకు ముప్పు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక హక్కులు, చట్టాలను కాపాడాలంటే, బతుకు భద్రంగా ఉండాలంటే పోరాటాలే శరణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్ సీనియర్ నాయకులు మైసయ్య, బల్లి వెంకన్న, బల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం





ఇ-చౌటుప్పల్, మే 5,క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలో జాతీయ రహదారి పై కొత్త బ్రిడ్జి వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్డు డివైడర్‌ను కారు అదుపుతప్పి బలంగా ఢీకొట్టిన ఘటనలో ఒకరు దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ కృష్ణానగర్‌లో నివసించే రుద్రరాజు వీర వెంకటరామరాజు (40) సినిమా షూటింగ్‌లకు క్యాటరింగ్ పనులు చేస్తుంటారు. మంగళవారం ఉదయం ఆయన తన టీమ్ సభ్యులు నాయుడు, రామకృష్ణ, రమేష్ కుమార్, శ్రీనివాసరాజులతో కలిసి టయోటా క్వాలిస్ ఏపీ 37 ఏజీ 3999 నెంబర్ గల కారులో హైదరాబాద్ నుండి మల్కాపురం వైపు బయలుదేరారు.? కరీంనగర్‌కు చెందిన తిప్పని శ్రీకర్ వాహనాన్ని నడుపుతుండగా, ఉదయం 6:10 గంటల సమయంలో తూప్రాన్‌పేట గ్రామ పరిధిలోని కొత్త బ్రిడ్జి వద్దకు రాగానే కారు అదుపు తప్పి నిర్మాణంలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక సీటులో కూర్చున్న వెంకటరామరాజు తలకు తీవ్ర గాయమైంది. వాహనంలోని మిగతా నలుగురికి పలుచోట్ల గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో అబ్దుల్లాపూర్ మెట్ లోని మనోజ్ఞ ఆస్పత్రికి తరలించారు. రుద్రరాజు వీర వెంకటరామరాజును పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడు తూర్పుగోదావరి జిల్లా, ఉప్పలగుప్తం మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృతుడి తమ్ముడు గుంటూరు సాయి రవి వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.




## మియాపూర్ లో బీజేపీ నాయకుల సంబరాలు..

### రానున్న రోజుల్లో తెలంగాణలోనూ పాగా వేస్తాం...

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** బెంగాల్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించి, అధికారం లోకి రావడం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ ఉమ్మడి మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనను చూసి జనం బీజేపీ పార్టీ కి పట్టం కట్టారని, ఇక ముందు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఇవే ఫలితాలు వాటాయని తెలిపారు. బెంగాల్ లో అరాచక పాలనకు చరమ గీతం పాడి, కమలానికి పట్టం కట్టిన అక్కడి ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అక్కడి ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. అవినీతి పాలకులకు ఇక నుండి రాజకీయ జీవితం ఉండదని, తెలంగాణలోనూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం దీప్తిశ్రీనగర్ లో మున్సిపల్ శానిటేషన్ డిపార్ట్మెంట్ రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తోటి ఎంప్లాయిస్ తో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉంది అని ఈ సందర్భంగా వారు అన్నారు

## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. పూల మాలలతో, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అంజన్ కుమార్ యాదవ్ మంచి పదవులు చేపట్టి బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు మరింత సహాయ సహకారం అందించాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలన్నారు.

# మే18,19 తేదీల్లో రామన్నపేటలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి పిలుపు



**ఆత్మకూరు ఎం, మే05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు ఎం మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు ఎం మండల మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక కూలీ, భూమి, ఉపాధి, సంక్షేమం, విద్య, వైద్యం, కూలీ పేటలో అభివృద్ధిపై నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తూ వ్యవసాయ కూలీలకు అండగా వ్యవసాయ కార్మిక సంఘం నిలిచిందని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ భూమిలేని ప్రతి పేదవాడికి ప్రభుత్వ భూములు పంచాలని కోరుతూ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాల భూములను దేశవ్యాప్తంగా పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని అన్నారు. నేడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంలో కూడా ఆనాడు కీలకపాత్ర పోషించిందని తెలిపారు. నేడు మోడీ బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న ఉపాధి హామీని రద్దు చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని ఆ కుట్రలను నిరంతరం కూలీలను సమీకరించి తిప్పి కొడుతుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను, ఉద్యమాలను సమీక్షించుకొని రానున్న కాలంలో వ్యవసాయ కార్మికుల, పేదల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం ఉద్యమాలు రూపొందించడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభల సందర్భంగా 18 వ తేదీన సాయంత్రం 5 గంటలకు వందలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెకట్రాములు, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ ప్రసంగిస్తారని తెలిపారు. 18న నిర్వహించే బహిరంగ సభలో ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, 19 నిర్వహించే ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం అన్ని మండలాలకు సంబంధించిన నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, వృత్తి సంఘాల జిల్లా నాయకులు వేముల బిక్షం, రచ్చ గోవర్ధన్, భాషబోయిన రాములు, తుమ్మల సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మరిపెల్లి మల్లయ్య, మల్లెల శ్రీశైలం, ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, బండ బీరయ్య, తుమ్మలగూడెం యాదయ్య, కూరెళ్ళ నాగయ్య, రేసు యాదిరెడ్డి, పొన్నగాని బిక్షపతి, వడ్లకొండ సోమక్క, తుమ్మలగూడెం గీత, కన్నెబోయిన అంజయ్య, భాషబోయిన బుగ్గయ్య, నార్కట్పల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆత్మకూరు ఎం, మే05/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ, ఆలేరు మున్సిపాలిటీల్లో, ఎనిమిది మంది కో ఆప్షన్స్ సభ్యుల ఎన్నిక ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన యాదగిరిగుట్ట పట్టణంలో గౌలికార్ అరుణ, సయ్యద్ రహిమ, బండి జంగమ్మ, షరీఫ్, ఎం ఎస్ విజయ్ కుమార్, చింతకింది మురళి, గుత్తా శమంతారెడ్డి, సిపిఎం కు చెందిన ఇంతియాజ్ ఇర్ఫానా కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎన్నికైన వారికి ధ్రువపత్రాలను అందజేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## రూ.20వేలు లంచం తీసుకుంటూ...

## ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి)** ఇంటి స్థలానికి సంబంధించి రికార్డులలో పేరు మార్పిడి విషయంలో బాధితుడి నుండి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన సంఘటన మంగళవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో చోటుచేసుకుంది.. ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్టాల్ గ్రామ పంచాయతీ కి చెందిన వ్యక్తి ఇంటి రిజిస్ట్రేషన్ కి సంబంధించిన డాక్యుమెంట్ పేపర్స్ ను గ్రామపంచాయతీ రికార్డులలో పేరు మార్పిడి చేయడానికి పంచాయితీ కార్యదర్శి శరత్ ను సంప్రదించగా గత కొద్ది నెలల నుంచి పంచాయతీ కార్యదర్శి శరత్ పలు ఇబ్బందులకు గురి చేస్తూ.. రూ.30వేలు లంచం డిమాండ్ చేశాడు. ఒప్పందం ప్రకారం బాధితుల నుంచి డబ్బులు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పంచాయితీ కార్యదర్శిని విచారణ చేసి కోర్ట్ లో హాజరు పరుస్తామని డి.ఎస్.పి తెలిపారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తా...

## 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా, వార్డులో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తానని కౌన్సిలర్ నాజియ మక్బూల్ అన్నారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. మంగళవారం తన వార్డులో కౌన్సిలర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందితో మురికి కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కల్వకుర్తి మున్సిపాలిటీలోని 18వ వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలైన పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.



# అధికారుల ఉదాసీనత పర్యవేక్షణ లోపంతో మార్కెట్ నిర్వాహకులు

**-రైస్ మిల్లర్లతో కలిసిపోయి రైతులను నిలువ దోపిడి**
**-సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** అధికారుల పర్యవేక్షణ లోపం ఉదాసీనత వల్ల మార్కెట్ నిర్వాహకులు రైస్ మిల్లర్లతో కలిసిపోయి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని జిల్లాస్థాయి,అధికారులు వెంటనే స్పందించి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం పులిగిల్ల,వలిగొండ, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వివిధ సమస్యలను గుర్తించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాలూ, తేమ,తరుగు పేరుతో ఒక 40 కిలోల బస్తాకు సుమారు రెండు కిలోల వరకు క్వింటాకు సుమారు 4 కిలోల మేరకు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఈ విషయంలో అధికారుల అలసత్వం, ఉదాసీనత వైఖరి, పర్యవేక్షణ లోపంతో కొంతమంది మార్కెట్ నిర్వాహకులు రైస్ మిల్లర్లతో కలిసిపోయి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని జిల్లాస్థాయి అధికారులు వీరిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలతో రైతులు మోసపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైస్ మిల్లర్లకు ప్రభుత్వానికి మధ్యన ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఉండటంవల్ల రైస్ మిల్లర్లు తమకు దిగుమతి చేసుకోవడానికి అవకాశం లేదని చెప్తున్నారన్నారు వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో అనేక ప్రైవేట్ సీడ్ సంస్థలు రైతులకు నాణ్యత లేని విత్తనాలను సరఫరా చేయడంవల్ల పంట దిగుబడిలో విపరీతమైన తాలు వస్తుందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ప్రభుత్వం సకాలంలో నాణ్యత కలిగిన విత్తనాలను అందించకపోవడంతో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఇప్పటికైనా అధికారులు అలసత్వాన్ని వీడి సక్రమమైన పర్యవేక్షణతో వ్యవహరించాలన్నారు,మండలంలో పెద్ద ఎత్తున రైతులు పడుతున్న ఇబ్బందులకు అధికారులు స్పందించి రైతుల నిలువు దోపిడిని అరికట్టే విధంగా రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు దొడ్డి బిక్షపతి,వేముల నాగరాజు,కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, వనం యాదయ్య, వడ్లకొండ శంకరయ్య, వేముల అమరేందర్, మారబోయిన, ముత్యాలు, వడ్డెమాని రవి, వరికుప్పల వెంకటేశం,వేముల నరసింహ, రైతులు లక్ష్మయ్య, కిష్టయ్య, నరసింహ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం దుకాణాల్లో సీసీ కెమెరాలు, అలారాలు తప్పనిసరి

**మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే**
**కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి**
**అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు**




**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్** హుజూర్నగర్ పట్టణ పోలీసులు మంగళవారం గోల్డ్ షాప్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు హాజరై గోల్డ్ షాప్ యజమానులకు భద్రతా అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉన్నదని వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్థికపరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణ చర్యలు సైతం తీసుకునేలా షాప్ యజమానులను మోటివేట్ చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహా సూచించారని డిఎస్పి తెలిపారు. బంగారు దుకాణాలలో అత్యాధునికమైన సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలువైన ఆభరణాలు సేఫ్ లాకర్లలో ఉంచాలని సేఫ్ లాకర్ లేనట్లయితే వస్తువులు రాత్రిపూట దుకాణంలో ఉంచకూడదని హెచ్చరించారు. ప్రజలకు, వ్యాపారాలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుందని, స్వీయ రక్షణ చర్యలు సైతం యజమానులు పాటించాలని ఈ సందర్భంగా కోరారు. దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో 24 గంటలు పోలీసు బీట్ సిస్టం పెంచడం జరిగినది అన్నారు. అనుకోని సంఘటనలు జరిగి బాధపడే దానికంటే ముందస్తుగానే రక్షణ పరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

# తాలు పేరిట తరుగు తీయకూడదు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** నూతనకల్ మండలం చిల్పకుంట్లలోని ఐకెపి సెంటర్ ను రైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టం చేసిన రైతన్న ను ఇబ్బందులకు గురి చేయొద్దని ఐకెపి సెంటర్ నిర్వాహకులను కోరారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. లారీలను సమయానికి పంపించాలని అధికారులను కోరారు. తాలు పేరుతో క్వింటాకు రెండు నుంచి మూడు కిలోల చొప్పున మిల్లర్లు తరుగు తీస్తున్నారని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ సామ సురేందర్ రెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి గజ్జల శ్రీనివాస్ రెడ్డి రైతులు బద్దం ఇంద్రసేనారెడ్డి తొట్ల మహేష్ సింగిరెడ్డి ఉప్పల్ రెడ్డి కొత్తపల్లి రాంరెడ్డి పులుసు లింగ మల్లయ్య జటంగి మహేష్ మందడి చంద్రారెడ్డి కూసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



**ఆత్మకూరు ఎం, మే 05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పల్లెర్ల గ్రామంలో ఐకెపి సెంటర్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆ రైతు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం చాలా బాధాకరం.ప్రభుత్వం ముందుగానే కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాల్సి ఉండగా, ఆలస్యంగా ప్రారంభించడం వల్ల రైతులు రోజుల తరబడి ఐకెపి సెంటర్ల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్నిచోట్ల వడ్ల కొనుగోలు మందగించగా, మరికొన్ని ప్రాంతాల్లో పూర్తిగా నిలిచిపోయింది.వర్షాలు పడుతున్నా సరైన టార్పాలిన్ కవర్లు లేక రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఆందోళన చెందుతున్నారు. తడిసిన వడ్లకు నాణ్యత పేరుతో కోతలు పెట్టడం రైతులపై మరో భారం అవుతోంది.రైతు పండించిన ప్రతి గింజ వెనుక చెమట ఉంది కానీ ప్రభుత్వ వ్యవస్థలో సమన్వయం లేక రైతు కష్టానికి గౌరవం దక్కడం లేదు.

కొనుగోలు కేంద్రాల్లో తగిన సిబ్బంది లేరు.గన్నీ బ్యాగుల కొరత ఉంది.తూకాల ప్రక్రియ నెమ్మదిగా జరుగుతోంది. చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయి.ఇది రైతులపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని పెంచుతోంది.ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని కొనుగోలు కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలి.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్లు కొనాలి.వెంటనే చెల్లింపులు చేయాలి.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.అన్నదాతను ఇబ్బందులకు గురిచేయడం ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు.రైతు చెమటకు విలువ ఇవ్వాలి.రైతు కష్టాన్ని గౌరవించి వెంటనే ప్రభుత్వం వడ్ల కొనుగోలు రైస్ మిల్లర్లతో చర్చించి వేగవంతం చేయాలని లేనిచో ఇప్పుడు పడే అకాల వర్షాలతో పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు వడ్లు అమ్ముకోలేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఆలస్యంగా ప్రారంభించిన ఐకెపి సెంటర్లు మొదలుపెట్టి నెల రోజులు కావస్తున్న ఒకటి బై నాల్గవ వంతు వడ్లు కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోయింది. ప్రభుత్వ ఈ నిర్లక్ష్య వైఖరి రైతులు తీవ్రంగా నష్టపోయి భవిష్యత్తులో లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య,బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం,ఏదుల్లా మల్లారెడ్డి, సోలిపురం నరసింహారెడ్డి, గోరిపెల్లి మల్లారెడ్డి,శోభన్ బాబు, పాలెం నరసింహారావు, సోలిపురం మల్లారెడ్డి, లోడి ఆనంద్,లోడి వెంకన్న,చంద్రశేఖర్, రావుల కృష్ణా మూర్తి,గుండు నరసయ్య, లోడి బద్రి ,మంటిపెల్లి చంద్రయ్య, పాపయ్య ,స్వామి ,నర్సిరెడ్డి, కుమార్, చందు ,వార్డ్ మెంబెర్స్ ఆంబోజి కృష్ణ ,లోడి మనీకాంత్, పొడుగు సతయ్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిన నేతలు

**ప్రధాని మోదీ పాలనకు మూడు రాష్ట్రాల్లో విజయం నిదర్శనం**

**బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్**

**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ (పాలకవీడు)** పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో పాలకీడు మండలంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో బాణ సంచలు కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలపై ప్రజలు నమ్మకం ఉంచడం, కార్యకర్తలు అహర్నిశలూ శ్రమించడం వల్లనే మూడు రాష్ట్రాల్లో పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు .ఇప్పటికైనా హిందువులు ఏకమై భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు. ఈ సంబరాల్లో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండ్రెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు, సురోజు ఉపేంద్ర చారి, మంద చిన్న లాజరు, పాలకవీడు బూత్ అధ్యక్షులు, గ్రామపంచాయతీ మూడో వార్డు నెంబర్ కొండ నాగమణి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు, మేకల శ్రీనివాస్ నాయుడు, బెజ్జం సైదులు, కుందూరు మట్టా రెడ్డి, మండల సీనియర్ నాయకులు, గండ్ర కాటంరాజు, పుట్లూరి వెంకట్ రెడ్డి, లౌడియా రమేష్ నాయక్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సబితమ్మ జన్మదిన వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి జన్మదినం సందర్భంగా జిహెచ్ఎంసి 60వ డివిజన్ వివేకానంద ఎక్స్ రోడ్ జిల్లెలగూడ లో సబితమ్మ జన్మదిన కార్యక్రమాలు ఘణంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబితమ్మ అభిమానులు, పార్టీ నాయకులు, మహిళలు నాయకురాళ్ళు సబితమ్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సబితమ్మ సేవలను అందరూ గుర్తు చేసుకోవడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గానికి సబితమ్మ నాయకత్వం వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సిద్ధల లావణ్య బీరప్ప, ధనలక్ష్మిరాజకుమార్, గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దాలపద్మ అంజయ్య, కాంటెస్ట్ కార్పోరేటర్లు బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, అబ్బనమోని గోపి యాదవ్, సిరుర్ బాల్ రాజ్, తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్త, మాజీ టెంపుల్ డైరెక్టర్లు, మేకల యాదగిరి, సుర్వి లత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, మాజీ కోఆప్షన్ సభ్యులు స్నేహలత, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ పంతంగి మాధవి, జమాల్పూర్ సునీత బాలరాజ్, ఐతరాజు వెంకటేష్, నాయకులు పుప్పాల సాయి చరణ్, సీనియర్ నాయకులు బిందు గీత, లక్ష్మణ్, నర్సింహాయాదవ్, మేకల కృష్ణ ముదిరాజ్, సత్యం, కడమంచి నర్సింహ్మ, తోటకూరి నాగరాజుయాదవ్, చందు శివకృష్ణ ముదిరాజ్, ధారల మధు, వెంకట్ రెడ్డి, కైలాసం, యాదగిరి రెడ్డి, జగల్ రెడ్డి, రూప్ కరన్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో దిశా నిర్దేశం





**ఆత్మకూరు ఎం, మే05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బైపాస్ రోడ్డులోని కొత్త వివేరా హోటల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు జిల్లా అభివృద్ధిపై చర్చించి బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా దిశ నిర్దేశం చేయడం జరిగింది. సంఘటన సృజన అభియాన్లో భాగంగా పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సమగ్రంగా విశ్లేషణ చేస్తూ జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో పార్టీ బలోపేతం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం అని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. అలాగే సంఘటన సృజన అభియాన్ల భాగంగా పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రచార విధానాలు, యువత మరియు మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ, అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ వేముల వీరేశం,ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, సంఘటన సృజన అభ్యాన్' జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నూతి శ్రీకాంత్, వివిధ జిల్లాల అధ్యక్షులు,నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వడ్లను కొనాలని రైతులతో కలిసి బిఆర్ఎస్ ధర్నా



**ఆత్మకూరు ఎం, మే05/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ మార్కెట్ యార్డ్ లోని వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగినది,నెల రోజుల పైగా వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభం చేసి తూకాలు వెయ్యకుండా జాప్యం చేస్తూ దళారులకు విక్రయించే విదంగా కాలయాపన చేస్తున్నారు. ప్రస్తుత అరకొరగా పెడుతున్న వడ్ల కొనుగోలు ను 40 కిలోల తూకంలో 2కిలోల నుంచి 3కిలోల పైచిలుకు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తూ ప్రభుత్వ పెద్దలు మిలర్లతో కుమ్మకు అయ్యి రైతులను ముంచుతున్నారు. విషయం తెలుసుకొని మార్కెట్ ముందు భువనగిరి దాహదారిపై రైతులతో కలసి ధర్నా నిర్వహించడం జరిగినది. వర్షాలు వస్తే రైతులు ఆగం అయ్యి అప్పులపాలు అవుతారని స్వార్థాలు వీడి త్వరగా ధాన్యాన్ని తరుగు పేరుతో కట్టింగ్ లేకుండా కొనుగోళ్లు చెయ్యాలని ,తూకం వేసిన వడ్లను వెంటనే మార్కెట్ నుండి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోన్నె బోయిన రమేష్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను ,మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ , మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు , కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, డివిఎంఎస్ జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్, మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి ,గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాది, నేర్లకంటి మత్స్యగిరి, పసునూరి సత్తిరెడ్డి,మాజీ సర్పంచ్లు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, నాయకులు కూరెళ్ల పరమేష్,పురుగుల మల్లయ్య , సామ పద్మా రెడ్డి ,నల్ల ప్రభాకర్, కోక బిక్షం , చేతరాశి వెంకన్న, అన్నందాస్ విద్యాసాగర్, మొరిగాల వేంకన్న ,మొరిగాల శ్రీనివాస్,జంగ సతీష్, లోతకుంట అనిల్, బందెల శ్రీను,జిట్ట సాయి కుమార్, పోన్నె బోయిన మచ్చగిరి, చక్క అశోక్, కూరెళ్ల సురేష్, దాసరి ఎలెందర్, మల్లేష్, బుర్ర వెంకన్న బద్దం సంజీవరెడ్డి , గజ్జి నరసింహ గంధమాల కిష్టయ్య, పులగం దామోదర్ రెడ్డి, మర్రి వెంకన్న, కల్వల రాము,బాలగాని శ్రీను, కొమురయ్య,అవిశెట్టి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**-బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నిఐకెపి,పిఎసిఎస్సి సెంటర్లలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులుపాశం భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై రైతు పండించిన ధాన్యాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులకు రైతులను గురిచేస్తూ, మిల్లర్లతో కుమ్మక్కై తరుగు పేరుతో,తేమ పేరుతో,లారీలను మిల్లర్లు అన్లోడింగ్ చేయకపోవడంతో లారీలవారు రైతుల వద్ద వెయిటింగ్ చార్జి వసూలు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఐకెపి సెంటర్లో అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా తాగునీటి సౌకర్యం, రైతులకు సేద తీర్చుకోవడానికి టెంట్లు ఏర్పాట్లు, చేయాలని రైతు పండించిన ధాన్యాన్ని వర్షాల భారీ నుండి కాపాడుకోవడానికి టార్ఫిన్ కవర్లు పంపిణీ చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. లేని ఎడల ఈ రాష్ట్ర ప్రభుత్వ లో ఉన్నటువంటి ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ గ్రామ గ్రామాన రైతులతో పాటు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అడ్డుకుంటారని వారు హెచ్చరించారు. అదేవిధంగా వలిగొండ పట్టణానికి చెందినటువంటి స్థానిక ఎమ్మెల్యే తన మండలంలో ఎలాంటి సందర్శన లేకుండా మీడియా ముఖంగా మా ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తుందని గొప్పలు చెప్పుకోవడం జరుగుతుంది. ఈ కాంగ్రెస్ నాయకులకు సొల్లు సప్పుడే తప్ప,



పనులు మాత్రం ఆచరణలో ఎక్కడ చేయరని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రైతు పండించిన ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేయించి,అన్లోడింగ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి,బిజెపి జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి, రాములు,మంద నరసింహ,శ్రీనివాస్, పద్మా రెడ్డి,రామ నర్సు,జనార్దన్ రెడ్డి, మండలపదాధికారులు నాగరాజు రంజిత్ రెడ్డి,లింగస్వామి గౌడ్,దయాకర్, నరేందర్ రెడ్డి, వెంకటేశం, అనిల్,నరేష్, రామచంద్రం, శ్రీనివాస్,వార్డ్ మెంబర్ అరుణ్, మచ్చ గిరి, మహేష్,మురళి, కిట్టు,రాములు, నరసింహ,రాజేశ్వర చారి,రమేష్, లింగస్వామి,కీర్తి వెంకటేశం,దెయ్యాల వెంకటేష్,గోవర్ధన్ చారి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో నీరు అందించాలి : పాల్వాయి స్రవంతి రెడ్డి

**పలివెల చెక్ డ్యామ్ తోపాటు కాలువలు పరిశీలన**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతులకు సకాలంలో నీరు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి డిమాండ్ చేశారు..మంగళవారం రోజు ఆమె మండలములోని పలివెల చెక్ డ్యామ్ వద్ద నెలకొన్న సమస్యలను పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించి ,చరవాణి ద్వారా ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి తో మాట్లాడి వివరించారు..అనంతరం పాల్వాయి స్రవంతి రెడ్డి మాట్లాడారు..మండలములోని పలు గ్రామాలలో చెరువులకు నీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు..చెక్ డ్యామ్ నుండి ఎలగలగూడెం ,కచలాపురం,జక్కలవారిగూడెం, నుండి మునుగోడు పెద్ద చెరువుకు నీరు అందించి రైతుకు నీరు అందించే వరకు ప్రభుత్వంపై రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు..రైతన్న బాగుంటేనే దేశం బాగుంటుంది అని,ప్రధాన జీవనాధారం అయిన వరి సాగు చేయాలంటే రైతులకు సకాలంలో నీరు అందించారన్నారు..పలివెల చెక్ డ్యామ్ నుండి మునుగోడు వరకు వున్న కాలువలను అధికారులు పరిశిమిచి వెంటనే మరమత్తులు చేపట్టి నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు... రైతులకు సకాలములో నీరు అందించకపోతే నియోజకవర్గ



కేంద్రమైన మునుగోడులో రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు...పలివెల నుండి చీకటిమామిడి వెళ్ళే దారిలోనీ వాగులో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు.. మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,గజ్జల బాలరాజు గౌడ్,జిట్టగోని మల్లేశం,కొండవీటి మోహన్ రెడ్డి,కొండవీటి రాంరెడ్డి,నాతి రాము,స్వామి,బత్తుల శేఖర్,గోస్కొండ స్వామి,బత్తుల వెంకన్న, ఎట్టయ్య, పంతంగి బాలయ్య,స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గళమెత్తనున్న టీఆర్ఎస్ అధినేత్రి

**8న పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారని, 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని అదే రోజు సాయంత్రం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై ‘జనంబాట” కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పుట్టినరోజును పురస్కరించు కుని, 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్‌లో టీమ్ సబితమ్మ ఆధ్వర్యంలో విరాట్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో స్థానిక ప్రజలకు సాధారణ పరీక్షలతోపాటు రక్త పరీక్షలు, బీపీ మరియు షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. నిపుణులైన వైద్యులు రోగులకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ యొక్క ప్రాంతంలో నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, సబితమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని టీమ్ సబితమ్మ సభ్యులు మరియు స్థానిక ప్రజలు నాయకులు ఆకాంక్షించారు. టీం సబితమ్మ సభ్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే సబితా ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, జటావత్ శీను నాయక్, దిండు భూపేష్ గౌడ్, లలిత జగన్, ఎండి రజాక్, ప్రవీణ్ రెడ్డి, బాల్రాజ్ సునీత, నిర్మల రెడ్డి, సదానంద్, జగన్ రెడ్డి, బిందు శివ, ఫణిందర్, మోహన్ నాయక్, రాజేష్ కుమార్, కిషన్ చారి, సాయికుమార, వినోద్, శ్రీనివాస్, జిల్లా సౌందర్య విజయ్, విరాట్ హాస్పిటల్ సిబ్బంది మరియు భారీ సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణుల సంబరాలు



**బాలాపూర్ క్రైమ్ మిర్రర్** బిజెపి రాష్ట్ర కార్యాలయములో బిజెపి రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీని కలిసి బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి లలో విజయాన్ని సాధించి, కేరళ, తమిళనాడు లలో మంచి ఓట్ బ్యాంకును సాధించి బలోపేతంగా నిలబడిన సందర్భంగా రాష్ట్ర బీజేపీ కోపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి పూల భోకేతో శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# ప్రభుత్వ దవాఖానాలో కాన్పుల సంఖ్య పెంచాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)** మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం పిఓ ఎంహెచ్ఎన్ నాజియా సందర్శించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆశా డే సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 12 వారాల్లోపు గర్భవతులను గుర్తించి ఎంసిహెచ్ పోర్టల్ ఆన్లైన్ చేసి మెడికల్ ఆఫీసర్ ద్వారా పరీక్షలు చేయించించాలని తెలిపారు. ప్రతి గర్భిణి స్త్రీ లను ప్రభుత్వ ఆసుపత్రి లోనే డెలివరీ చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సంఖ్య పెంచాలని,ప్రతి నెలకు కనీసం 10 డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఓ ఆశ్రిత,సిహెచ్ఓ చరణ్ నాయక్, దయామణి,చిన్ని ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# విద్యా స్వేచ్ఛపై దాడులను ఖండిద్దాం .!

## - హెచ్ సి యు లో క్యాంపస్ ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.

## - విద్యార్థులపై దాడికి పాల్పడిన ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయాలి.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు)లో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. థియేటర్ విభాగానికి చెందిన విద్యార్థులు తమ అకడమిక్ మూల్యాంకనంలో భాగంగా ప్రదర్శించిన "హోలీ" నాటకాన్ని అడ్డుకునేందుకు ఏబీవీపీ కార్యకర్తలు చేసిన దాడి, క్యాంపస్ ప్రజాస్వామ్యంపై నేరుగా జరిగిన దాడిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ భావిస్తుంది.

మే 3న నాటకం ప్రదర్శన అనంతరం కొందరు ఏబీవీపీ కార్యకర్తలు అల్లర్లు సృష్టించి, విద్యార్థులను బెదిరించడం, తదుపరి రోజు ప్రదర్శనను అడ్డుకుంటామని హెచ్చరించడం అత్యంత దుర్మార్గమైన చర్య. మే 4న పెద్ద ఎత్తున విద్యార్థులు నాటకాన్ని వీక్షించేందుకు హాజరైన సమయంలో, ముందస్తు ప్రణాళికతో వచ్చిన ఏబీవీపీ గుంపులు హాల్‌పై దాడి చేసి, బీర్ బాటిళ్లు, రాళ్లు, కర్రలతో హింసకు దిగడం తీవ్రంగా ఖండనీయం ఈ దాడిలో పలువురు విద్యార్థులు గాయపడగా, ఎస్ ఎఫ్ ఐ నాయకులు కూడా తీవ్ర గాయాలతో చికిత్స పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ఎన్నికైన విద్యార్థి యూనియన్ సభ్యులే ఈ దాడులకు నాయకత్వం వహించడం. విద్యార్థుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న వారు, గుండాగిరీకి పాల్పడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. "గోలి మారో సాలోన్ కో" వంటి హింసాత్మక నినాదాలు చేయడం, విద్యార్థులు మరియు అధ్యాపకులను బెదిరించడం అసహ్యకరమైన చర్య.

ఒక అకడమిక్ కార్యక్రమాన్ని "మతభావాలను దెబ్బతీస్తోంది" అనే పేరుతో అడ్డుకోవడం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి. విద్యార్థులు తమ పాఠ్యాంశాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలకు కూడా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడం అత్యంత ప్రమాదకరం. ఇది విద్యా స్వేచ్ఛను హరిస్తూ, క్యాంపస్‌ను భయాందోళనల వాతావరణంలోకి నెట్టే ప్రయత్నం.

క్యాంపస్ లో హింసకు పాల్పడిన ఏబీవీపీ కార్యకర్తలు మరియు సంబంధిత యూనియన్ సభ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలి, గాయపడిన విద్యార్థులకు తక్షణ వైద్య సహాయం, న్యాయం అందించాలి, క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతను యూనివర్సిటీ యాజమాన్యం పకడ్బందీగా అమలు చేయాలి. క్యాంపస్ లో విద్యా స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కులను కాపాడేందుకు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి క్యాంపస్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. హింస, అసహనం, ద్వేష రాజకీయాలను ఎదిరించి, విద్యా స్వేచ్ఛను రక్షించేందుకు విద్యార్థి సమాజం పోరాడాలి అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు జిల్లా ఉపాధ్యక్షులు సంగీత జిల్లా కమిటీ సభ్యులు సుశాంత్, భాను శ్రీకర్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతి పెద్ద ఫిల్మ్ ఫెస్టివల్‌కు రంగం సిద్ధం

- ప్రపంచ వేదికపై హైదరాబాద్ దూసుకుపోతుంది
- ఫార్మా, ఐటీ హబ్‌గా గ్లోబల్ గుర్తింపు
- మెడికల్ టూరిజంలో కొత్త దిశగా అడుగులు
- సినీ వేడుకలకు హైదరాబాద్ కేంద్రబిందువు
- 43 దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ వేడుక
- సినిమా--ఓటీటీ--సోషల్ మీడియా మహాసమ్మేళనం
- ప్రపంచ స్థాయి ఈవెంట్‌కు ప్రభుత్వ ప్రోత్సాహం
- "చిత్రపురి ఫిల్మ్ ఫెస్టివల్" వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహా



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 05:** హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డిలోని తన నివాసంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న "చిత్రపురి ఫిల్మ్ ఫెస్టివల్"కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ నగరం ఫార్మా, ఐటీ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామన్నారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, మిడిల్ ఈస్ట్, యూరోప్, ఆఫ్రికా దేశాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహణకు హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని మంత్రి చెప్పారు. దేశంలోనే అతిపెద్ద ఫిల్మ్ ఫెస్టివల్‌గా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో సినిమా, ఓటీటీ, యూట్యూబ్ వంటి రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొనేలా నిర్వాహకులు ప్రణాళిక రూపొందించినందుకు మంత్రి అభినందించారు. ఈ ఫెస్టివల్‌కు 43 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే దేశంలోని 8 రాష్ట్రాల నుంచి ఫిల్మ్ మేకర్స్, కళాకారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు మంత్రికి వివరించారు. సినిమా, ఓటీటీ, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఒకే వేదికపైకి రావడం ఇదే తొలిసారిగా జరుగుతుందని తెలిపారు.

# ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో మియాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** చలివేంద్రం ప్రారంభం, నిర్వహణ అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు. వేసవికాలంలో దాహంతో అల్లాడిపోతు న్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ. నీరు జీవం' అని మనం చెప్పుకుంటాం. ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, బి సి సంఘం ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న, కంటేస్టెడ్ కార్పొరేటర్లు ఇలియాస్ షరీఫ్, బండారు మోహన్ ముదిరాజ్ , అట్టేపల్లి రాంప్రభు, రేపన్ బిక్షపతి, మహేందర్ ముదిరాజ్, గంగాధర్రావు , రాజన్, బి.ఎస్.ఎన్ కిషోర్, బి ఎస్ ఎన్ సాయి, మహ్మద్ ఖాజా, తాండ్ర రామచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, పూజారి గిరయ్య, గోల్కొండ తిమ్మరాజు, మోదిన గిరి, బాబు, పులి భీమయ్య, ముద్దంగుల గిరి, గోల్కొండ శేఖర్, సాంబయ్య, నరేష్, జెరిపేటి ఈశ్వర్, గుంజ నగేశ్ , మల్లికార్జున రావు, మారుతీ రావు, ఆకుల లక్ష్మణ్, మన్నే సురేష్ ముదిరాజ్, విజయేంద్రసింగ్, విజయ్ ముదిరాజ్, సత్యం, శంకర్ నాయక్, దుర్గేష్ మహిళా నాయకురాలు లు బ్లాక్ అధ్యక్షులు ఉయ్యూరు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.